## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.



9963891967




### అంగరంగ వైభవంగా..

# సీతారాముల కళ్యాణం





**కామారెడ్డి ప్రతినిధి మార్చి 26. (ప్రజాజ్యోతి)** పాల్వంచ మండలం ఫరీద్ పేట్ గ్రామంలో పండితులు పర్య వేక్షణలో శ్రీ ఆంజనేయ దేవాలయంలో ప్రాంగణంలో కల్యాణ కార్యక్రమం వేడుకులా నిర్వహించారు ఈ కళ్యాణాన్ని వీక్షించేందుకు గ్రామం లోని ప్రజలు విచ్చేసి కన్నులారా కళ్యాణాన్ని వీక్షించారు రాముల వారి కల్యాణ విశేషాన్ని భక్తులకు పండితులు శ్రీరామనవమి పండగ గురించి భక్తులకు వివరిస్తూ శ్రీరాముడు వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి, గురువారము నాడు పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో అంటే మధ్యాహ్నం 12 గంటల వేళలో త్రేతాయుగంలో జన్మించాడు. ఆ మహనీయుని జన్మ దినమును ప్రజలు పండుగగా జరుపుకుంటారు. పదునాలుగు సంవత్సరములు అరణ్యవాసము, రావణ సంహారము తరువాత శ్రీరాముడు సీతాసమేతంగా అయోధ్యలో పట్టాభిషిక్తుడైనాడు. ఈ శుభ సంఘటన కూడా చైత్ర శుద్ధ నవమి నాడే జరిగినదని ప్రజల విశ్వాసము. శ్రీసీతారాముల కళ్యాణం కూడా ఈరోజునే జరిగింది. ఈ చైత్ర శుద్ధ నవమి నాడు తెలంగాణాలో

-మిగతా 2లో..



నాలుగు నెలలుగా ఉపాధి హామీ కూలీలకు

# వేతనాలు బకాయి



**- జీవనోపాధి సంక్షోభంలో కార్మికులు,**
**-రోడ్డున పడిన కుటుంబాలు, అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**

కామారెడ్డి రూరల్, మార్చి 27 (ప్రజా జ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీల పరిస్థితి రోజురోజుకు దయనీయంగా మారుతోంది. గ్రామీణ పేదలకు ఉపాధి

-మిగతా 2లో..

### శ్రీరామనవమి సందర్భంగా విస్తృత

# భద్రతా ఏర్పాట్లు

## - జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 27. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మరియు బాన్సువాడ పట్టణాల్లో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని విస్తృత స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర తెలిపారు. భక్తులు ప్రశాంతంగా, సురక్షితంగా పండుగను జరుపుకునేలా అన్ని కీలక ప్రాంతాల్లో పోలీస్ సిబ్బందిని మోహరించడం జరిగింది. పట్టణాల ప్రధాన కూడళ్ల వద్ద ప్రత్యేకంగా సర్వే లెన్స్ 30 సీసీ కెమెరాలను

-మిగతా 2లో..



## అంగరంగ వైభవంగా..

# సీతారాముల కళ్యాణం

గల భద్రాచలమందు సీతారామ కళ్యాణ ఉత్సవాన్నివైభవోపేతంగా జరుపుతారు భద్రాచలంలో ఎప్పుడు అయితే జరుపుతారో ఇక్కడ కూడా మనం జరుపుకుంటాం అని తెలిపారు అలాగే చరిత్ర ను తెలియచేస్తూ

రామాయణంలో అయోధ్యకు రాజైన దశరథుడికి ముగ్గురు భార్యలు; కౌసల్య, సుమిత్ర, కైకేయి. ఆయనకు ఉన్న బాధ అంతా సంతానం గురించే. సంతానం లేక పోతే రాజ్యానికి వారసులు ఉండరని. అప్పుడు వశిష్ట మహాముని రాజుకు పుత్ర కామేష్టి యాగం చేయమని సలహా ఇచ్చాడు. రుష్య శృంగ మహామునికి యజ్ఞాన్ని నిర్వహించే బాధ్యతను అప్పజెప్పమన్నాడు. వెంటనే దశరథుడు ఆయన ఆశ్రమానికి వెళ్ళి ఆయనను తన వెంట అయోధ్యకు తీసుకుని వచ్చాడు. ఆ యజ్ఞానికి తృప్తి చెందిన అగ్ని దేవుడు పాయసంతో నిండిన ఒక పాత్రను దశరథుడికిచ్చి భార్యలకు ఇవ్వమన్నాడు. దశరథుడు అందులో సగ భాగం మొదటి భార్య కౌసల్యకూ, రెండో సగ భాగం చిన్న భార్య యైన కైకేయికి ఇచ్చాడు. వారిద్దరూ వారి వాటాల్లో సగం మిగిల్చి రెండో భార్యయైన సుమిత్రకు ఇచ్చారు. కొద్దికాలానికే వారు ముగ్గురూ గర్భం దాల్చారు. చైత్ర మాసం తొమ్మిదవ రోజైన నవమి నాడు, మధ్యాహ్నం కౌసల్య రామునికి జన్మనిచ్చింది. అలాగే కైకేయి భరతుడికీ, సుమిత్ర లక్ష్మణ శతృఘ్నులకు జన్మనిచ్చారు. శ్రీరాముడు ధర్మ సంస్థాపనార్థం అవతరించిన శ్రీ మహా విష్ణువు యొక్క ఏడవ అవతారం. రావణుని అంతమొందించడానికి అవతరించిన వాడు ఈ దేవుడు తదుపరి శ్రీరాముడి ఉత్సవం గురించి తెలుపుతూ ఈ పండగ సందర్భంగా హిందువులు సాధారణంగా తమ ఇళ్ళలో చిన్న సీతా రాముల విగ్రహాలకు కల్యాణోత్సవం నిర్వహిస్తుంటారు. చివరగా విగ్రహాలను వీధుల్లో ఊరేగిస్తారు. చైత్ర నవరాత్రి (మహారాష్ట్రలో), లేదా వసంతోత్సవం (ఆంధ్రప్రదేశ్ లో) తో తొమ్మిది రోజులు పాటు సాగే ఈ ఉత్సవాలను ముగిస్తారు. ఇటీవల జరిపిన జ్యోతిష శాస్త్ర పరిశోధనల ఆధారంగా శ్రీరాముడు క్రీ.పూ 5114, జనవరి 10 న జన్మించి ఉండవచ్చునని భావిస్తున్నారు. ఉత్సవంలో విశేషాలు సవరించు

ఆలయ పండితులచే నిర్వహించబడే సీతారాముల కల్యాణం. ఈ ఉత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారు.

బెల్లం, మరియు మిరియాలు కలిపి తయారు చేసే పానకం చాలా మందికి ప్రీతిపాత్రమైనది.

ఉత్సవ మూర్తుల ఊరేగింపు. రంగు నీళ్ళు చల్లుకుంటూ ఉల్లాసంగా సాగే వసంతోత్సవం.

ఈ సందర్భంగా హిందువులు ఉపవాస దీక్షను పాటిస్తారు లేదా పరిమితమైన ఆహారం స్వీకరిస్తారు దేవాలయాలను అందంగా విద్యుద్దీపపు కాంతులతో అలంకరిస్తారు. రామాయణాన్ని పారాయణం చేస్తారు. శ్రీరామునితో బాటు సీతాదేవిని, లక్ష్మణుని, ఆంజనేయుని కూడా ఆరాధించడం జరుగుతుంది.

భద్రాచలంలో రామదాసు చే కట్టబడిన రామాలయంలో, ప్రతి సంవత్సరం ఈ ఉత్సవం వైభవంగా చేస్తారు. ప్రభుత్వం తరపున, ముఖ్యమంత్రి తన తలమీద సీతారామ కళ్యాణ సందర్భంగా తలంబ్రాలకు వాడే ముత్యాలను తీసుకుని వస్తారు. దేశంలోని ప్రజలంతా సిరిసంపదలతో, సుఖ సంతోషాలతో ఉంటే అది రామరాజ్యమని హిందువుల విశ్వాసం. మహాత్మా గాంధీ కూడా స్వాతంత్ర్యానంతరం భారతదేశం రామరాజ్యంగా విలసిల్లాలని భావించాడు. సాధారణంగా ఈ పండుగ మార్చి లేదా ఏప్రిల్ నెలల్లో వస్తుంది. ఉదయాన్నే సూర్యభగవానునికి ప్రార్థన చేయడంతో ఉత్సవం ఆరంభమౌతుంది. శ్రీరాముడు జన్మించినట్లుగా చెప్పబడుతున్న సమయం మధ్యాహ్నం కావున ఈ సమయంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. ప్రత్యేకించి ఉత్తర భారతదేశంలో భక్తులను విశేషంగా ఆకర్షించేది ఊరేగింపు ఉత్సవం. ఈ ఉత్సవంలో ప్రధాన ఆకర్షణ అందంగా అలంకరించిన రథం, అందులో రాముడు, లక్ష్మణుడు, సీత, హనుమంతుల వేషాలు ధరించిన నలుగురు వ్యక్తులు. ఈ రథంతో పాటుగా పురాతన వేషధారణతో రాముని సైనికుల్లా కొద్దిమంది అనుసరిస్తారు. ఊరేగింపులో పాల్గొనేవారు చేసే రామరాజ్యాన్ని గురించిన పొగడ్తలు,నినాదాలతో యాత్ర సాగిపోతుంది .శ్రీరామనవమి వేసవి కాలం ప్రారంభంలో వస్తుంది. వేసవిలో సూర్యుడు ఉత్తరార్థ గోళానికి చేరువగా వస్తాడు. సూర్యుడు, రాముడు జన్మించిన సూర్యవంశానికి ఆరాధ్యుడిగా చెబుతారు. ఈ వంశానికి చెందిన ప్రముఖ రాజులు దిలీపుడు, రఘు మొదలైనవారు. వీరిలో రఘు కచ్చితంగా మాట మీద నిలబడే వాడిగా ప్రసిద్ధి గాంచాడు. శ్రీరాముడు కూడా ఆయన అడుగుజాడల్లోనే నడచి తండ్రి తన పినతల్లి కైకకు ఇచ్చిన మాటకోసం పదునాల్గేళ్ళు వనవాసం చేశాడు. దీనివల్లనే రాముని రఘురాముడు, రఘునాథుడు, రఘుపతి, రాఘవేంద్రుడు మొదలైన పేర్లతో పిలవబడుతుంటాడు.



"ర" అక్షరం ప్రాముఖ్యత : చారిత్రికంగా చూస్తే రామాయణం కథ ప్రాచుర్యం పొందడానికి పూర్వమే రామనవమి అనే రోజుకు ఒక ప్రాముఖ్యత ఉండేదని భావిస్తున్నారు. ముఖ్యంగా రామాయణం, రామ నవమిలలో సూర్యుని ఆరాధనకు చాలా ప్రాముఖ్యత ఉంది."రవి" అంటే సూర్యుడు. ప్రాచీన ఈజిప్ట నాగరికతలో సూర్యుని "అమన్ రా" లేదా "రా" అనేవారు. లాటిన్ భాషలో కూడా "రా" ప్రత్యయం వెలుగును సూచిస్తుంది. కడప దగ్గర ఉన్న ఒంటిమిట్ట ఆలయము కూడా ప్రాచీనమైనది.ప్రశస్తం :

'రామ' యనగా రమించుట అని అర్థం. కాన మనము ఎల్లప్పుడు మన హృదయకమలమందు వెలుగొందుచున్న ఆ 'శ్రీరాముని' కనుగొనుచుండవలె. ఒకసారి పార్వతీదేవి పరమశివుని 'కేనోపాయేన లఘునా విష్ణోర్నామ సహస్రకం' అని, విష్ణు సహస్రనామ స్తోత్రమునకు కాస్త సూక్ష్మమైన మార్గం చెప్పమని కోరుతుంది.

దానికి పరమేశ్వరుడు, "ఓ పార్వతీ! నేను నిరంతరము ఆ ఫలితము కొరకు జపించేది ఇదే సుమా!" అని ఈ క్రింది శ్లోకంతో మంత్రోపాసనచేస్తాడు

శ్లో॥ శ్రీ రామ రామ రామేతి రమే రామే మనోరమే । సహస్ర నామతత్తుల్యం రామనామ వరాననే ॥

ఈ శ్లోకం మూడుమార్లు స్మరించితే ఒక్క విష్ణు సహస్రనామ పారాయణ ఫలితమేకాదు, భక్తులకు శివసహస్రనామ ఫలితం కూడా లభిస్తుంది. దుష్టశిక్షణ, శిష్టరక్షణార్థమై చైత్రశుద్ధ నవమి నాడు ఐదుగ్రహాలు ఉచ్ఛస్థితిలో ఉన్నకాలమందు పునర్వసు నక్షత్రంతో కూడిన కర్కాటక లగ్నంలో పగటి సమయాన సాక్షాత్తు ఆ శ్రీహరియే కౌసల్యాపుత్రుడై ఈ భూమిపైన జన్మించిన పర్వదినాన్ని మనం 'శ్రీరామనవమి'గా విశేషంగా జరుపుకుంటాం.

ఏ భక్తులు కాశీలో జీవిస్తూ ఆ పుణ్యక్షేత్రమందు మరణిస్తారో వారి మరణ సమయాన ఆ భక్త వశంకరుడే ఈతారకమంత్రం వారి కుడి చెవిలో చెప్పి, వారికి సద్గతి కలిగిస్తాడన్నది భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఇక భక్త రామదాసు అయితే సరేసరి! శ్రీరామనామ గానమధుపానాన్ని భక్తితో సేవించి, శ్రీరామ నీనామ మేమి రుచిరా... ఎంతోరుచిరా... మరి ఎంతో రుచిరా... అని కీర్తించాడు. మనం శ్రీరామనామాన్ని ఉచ్ఛరించేటప్పుడు 'రా' అనగానే మన నోరు తెరచుకుని మనలోపల పాపాలన్ని బయటకు వచ్చి ఆ రామనామ అగ్నిజ్వాలలో పడి దహించుకుపోతాయట! అలాగనే 'మ'అనే అక్షరం ఉచ్ఛరించినప్పుడు మననోరు మూసుకుంటుంది కనుక బయట మనకు కనిపించే ఆ పాపాలు ఏవీ మనలోకి ప్రవేశించలేవట. అందువల్లనే మానవులకు ""రామనామ స్మరణ"మిక్కిలి జ్ఞానాన్ని, జన్మరాహిత్యాన్ని కలిగిస్తుందట! శ్రీరామనవమి రోజున వీధులలో పెద్ద పెద్ద పందిళ్ళు వేసి, సీతారామ కళ్యాణం చేస్తారు. ఇళ్ళల్లో కూడా యధాశక్తిగా రాముని పూజించి వడపప్పు, పానకం, నైవేద్యం చేసి అందరకీ పంచారు ఈ కల్యాణ మహోత్సవం అనంతరం విచ్చేసినటు వంటి భక్తులకు కల్యాణ అక్షింతలు ఇచ్చారు తదుపరి తీర్థ ప్రసాదం లో భాగంగా స్వామి వారి పానకం వితరణన చేశారు తదనంతరం విచ్చేసినటు భక్తులకు అన్నప్రసాదా వితరణ చేశారు.ఈ కళ్యాణ కార్యక్రమానికి గ్రామంలో ని ప్రజలు భక్తులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

### నాలుగు నెలలుగా ఉపాధి హామీ కూలీలకు

# వేతనాలు బకాయి

కల్పించి జీవనోపాధిని మెరుగుపరచాలనే ఉద్దేశంతో అమలు చేస్తున్న ఈ పథకం కింద పని చేసిన వందలాది మంది కార్మికులకు గత నాలుగు నెలలుగా వేతనాలు అందకపోవడంతో వారు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు. పని చేసిన కూలికి తగిన ప్రతిఫలం సమయానికి అందకపోవడం వల్ల కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఉపాధి హామీ పథకం పేద కుటుంబాలకు ఒక ప్రధాన ఆధారం. వ్యవసాయ పనులు లేని సమయంలో ఈ పథకం ద్వారా వచ్చే ఆదాయంపై ఆధారపడి జీవనం సాగించే కుటుంబాలు ప్రస్తుతం ఆదాయం లేక ఇబ్బందులు పడుతున్నాయి. వేతనాలు నిలిచిపోవడంతో కుటుంబాల ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నది. ఇంట్లో అవసరమైన సరుకులు కొనడానికి కూడా డబ్బులు లేకపోవడం, పిల్లల చదువులు కొనసాగించలేకపోవడం, వైద్య అవసరాలు తీర్చుకోలేకపోవడం వంటి సమస్యలు కూలీలను వెంటాడుతున్నాయి."మేము ఉదయం నుండి సాయంత్రం వరకు కష్టపడి పని చేస్తున్నాం. కానీ నాలుగు నెలలు గడిచినా మా కూలి డబ్బులు ఇప్పటివరకు రాలేదు. ఇంట్లో పిల్లలు ఆకలితో ఉండే పరిస్థితి వచ్చింది. అప్పులు చేసి జీవనం సాగిస్తున్నాం. ఇక ఎలా బ్రతకాలో తెలియడం లేదు" అంటూ కూలీలు కన్నీటి పర్యంతమవుతున్నారు.కొంతమంది కూలీలు అప్పులు తీసుకుని రోజువారీ అవసరాలు తీర్చుకుంటున్నారని, అయితే అప్పులపై వడ్డీలు పెరుగుతుండడంతో మరింత కష్టాల్లో పడుతున్నామని చెబుతున్నారు. గ్రామాల్లో అప్పులు కూడా దొరకని పరిస్థితి నెలకొనడంతో కొందరు కార్మికులు పనుల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాలని ఆలోచిస్తున్నట్టు తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లోనే పని లభిస్తుందని ఆశించిన కూలీలు ఇప్పుడు ఆశలు కోల్పోతున్నారు.ఇక మహిళా కూలీల పరిస్థితి మరింత దారుణంగా మారింది. కుటుంబ భారం మోస్తూ, పిల్లల సంరక్షణతో పాటు కూలి పనులు చేసే మహిళలు వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పిల్లల పోషణ, విద్య, ఆరోగ్యంపై ప్రభావం పడుతోందని వారు వాపోతున్నారు.ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి పరిష్కారం కనిపించలేదని కూలీలు ఆరోపిస్తున్నారు. స్థానిక అధికారుల నిర్లక్ష్యం, చెల్లింపుల్లో జాప్యం, పరిపాలనా లోపాల వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శిస్తున్నారు. కూలీలు చేసిన పనుల మస్టర్ రోల్స్ నమోదు అయినప్పటికీ, చెల్లింపులు మాత్రం ఆలస్యమవుతున్నాయని వారు చెబుతున్నారు.పథకం లక్ష్యం కూలీలకు కనీస జీవన భద్రత కల్పించడం అయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో అదే పథకం కూలీలకు భారంగా మారిందని సామాజిక వర్గాలు పేర్కొంటున్నాయి. వేతనాలు సమయానికి చెల్లించకపోతే పథకం అమలు ఉద్దేశమే నెరవేరదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఉపాధి కూలీలు వెంటనే తమ బకాయి వేతనాలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. "మా కష్టానికి సరైన విలువ ఇవ్వాలి. పని చేసిన రోజులకు వేతనాలు ఇవ్వడం మా హక్కు. ఇంకా ఆలస్యం చేస్తే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతాం" అని కూలీలు హెచ్చరిస్తున్నారు.ఈ నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని, బకాయి వేతనాలను వెంటనే కూలీల ఖాతాల్లో జమ చేయాలని స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు. కూలీల ఆవేదనను ప్రభుత్వం గమనించి త్వరితగతిన చర్యలు తీసుకుంటేనే వారి జీవనోపాధి పునరుద్ధరించబడుతుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదల జీవనాధారంగా నిలవాలంటే, చెల్లింపుల్లో పారదర్శకత, సమయపాలన అత్యంత అవసరం. లేనిపక్షంలో పేదల జీవితాలు మరింత సంక్షోభంలో పడే ప్రమాదం ఉందని సామాజిక కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు.

# శ్రీరామనవమి సందర్భంగా విస్తృత భద్రతా ఏర్పాట్లు

ఏర్పాటు చేసి ఎల్ఈడి స్క్రీన్ వ్యాన్ పై , డ్రోన్ల సహాయంతో నిరంతర పర్యవేక్షణ కొనసాగుతున్నదని ఎస్పీ పేర్కొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.జిల్లా ఎస్పీ స్వయంగా బందోబస్తు ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు మరియు సిబ్బందికి పలు సూచనలు చేసి భద్రతా చర్యలను మరింత బలోపేతం చేశారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి, పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.మతసామరస్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది అని మరొక్కసారి గుర్తు చేశారు.



# శ్రీరామ శోభాయాత్రలో సౌహార్ద సందేశం...



ముస్లిం సోదరుల నుంచి భక్తులకు పండ్ల పంపిణీ

బాన్సువాడ ఆర్‌సి, మార్చ్ 27 (ప్రజా జ్యోతి)
బీర్కూర్ మండల కేంద్రంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన శ్రీరామ శోభాయాత్ర సాంప్రదాయభరితంగా, ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక ఐక్యతకు ప్రతీకగా ముస్లిం సోదరులు ముందుకొచ్చి



భక్తులకు అరటి పండ్లు, మంచినీళ్ల పంపిణీ చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శోభాయాత్రలో పాల్గొన్న భక్తులకు హనుమాన్ స్వామి సేవకులుగా భావించి సేవలు అందించడం ద్వారా మతసామరస్యానికి వారు నిదర్శనంగా నిలిచారు. ఈ సందర్భంగా మస్జిద్ గురువు ఖాదర్ మాట్లాడుతూ, మనమందరం సోదరులుగా కలిసి జీవించాలని, కులమతాలకు అతీతంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ముస్లిం సోదరులు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యాలను చూసిన గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ, పరస్పర గౌరవం, సౌభ్రాతృత్వానికి ఇది గొప్ప ఉదాహరణగా కొనియాడారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మన్నాను, కలీం, ఎం.ఏ. అజర్, అఫ్సర్, హాజహాన్, గౌస్, కాలేదు, ఇర్ఫాన్ , వైస్ చైర్మన్ యామ రాములు , వైస్ ఎంపీపీ రఘు, మాధవ్, అంబిలి బసవరాజ్ పటేల్ ఉప సర్పంచ్ పరమేశ్వర్ పంతులు,తదితరులు పాల్గొన్నారు.

## రాత్రికి రాత్రి సిమెంట్ పైపులు దొంగిలించారు



బాన్సువాడ ఆర్ సి మార్చ్ 27 (ప్రజా జ్యోతి)
నసురుల్లాబాద్ మండలంలో గొప్పస్పల్లి గ్రామ శివారులోని అమృతం గండిలో సిమెంట్ పైపులు గురువారం రోజున గుర్తుతెలియని వ్యక్తులు ట్రాక్టర్ లో వేసుకొని పారిపోతుండగా అమృతం సాయిగౌడ్ చూసి 100 డయల్ కు చేయగా పోలీసులు వచ్చి విచారణ చేపట్టారని తెలిపారు దొంగిలించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# సీతారాముల కళ్యాణం మహోత్సవం: మేకల విట్టల్



బాన్సువాడ ఆర్ సి, మార్చ్ 27 (ప్రజాజ్యోతి)
బీర్కూర్ మండల కేంద్రంలోని శ్రీరామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించి, సీతారాముల కళ్యాణాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామంలో శోభయాత్ర నిర్వహించారు. ఈ పవిత్ర వేడుకను తిలకించేందుకు పరిసర గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అర్చకులు సాంప్రదాయబద్ధంగా వేద మంత్రోచ్ఛారణల మధ్య సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించగా, కళ్యాణ వేడుక అందరికీ చూడముచ్చటగా నిలిచింది.



అనంతరం ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందారు.
ఈ కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పుతూ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మతేజ , ఉప సర్పంచ్ పరమేశ్వర్ పంతులు,మేకల విట్టల్, అంబిలి బసవరాజ్ పటేల్, మాజీ ఎంపీపీ లు రఘు, విజయ ప్రకాష్, కొల్లి గాంధీ, మాధవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం...



కామారెడ్డి ప్రతినిధి మార్చి 27.(ప్రజాజ్యోతి)
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కామారెడ్డి నియోజకవర్గం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శుల సమావేశం శుక్రవారం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. బిజెపి పార్టీ గ్రామస్థాయి నుండి కామారెడ్డి నియోజకవర్గం లో మరింత పరిశ్రమ చేసేందుకే ప్రతి ఒక్కరు కిందిస్థాయి కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని బిజెపి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల బిజెపి పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవం



బీబీపేట్ ప్రజా జ్యోతి మార్చి 27
బీబీపేట మండల కేంద్రంలో శుక్రవారం రోజున శ్రీ హనుమాన్ దేవాలయం ఆవరణలో శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా శ్రీ సీతారామ చంద్రుల స్వామి వారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపించారు. ఇట్టి కల్యాణ వైభోగ మహోత్సవానికి తొలుత శ్రీ స్వామివారి గోటి తలంబ్రాలను శ్రీ నగేశ్వర స్వామి ఆలయం నుండి హనుమాన్ మాల ధారణ స్వాములు మరియు సర్పంచ్ ఉప్పల సాత్విక సాయి, వాసవి మాత మహిళలు పుర ప్రముఖుల వారి ఆధ్వర్యంలో భాజా భజంత్రిలతో డప్పు చెప్పులతో మేళ తాళాలతో భజన సంకీర్తనలతో పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లడం జరిగింది. అనంతరం శ్రీ స్వామివారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఇట్టి స్వామివారి కల్యాణానికి గ్రామ సర్పంచ్ ఉప్పల సాత్విక సాయి పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగింది. ఇట్టి కళ్యాణం లో యువత ముందుండి రాముల వారి కళ్యాణం లో ప్రత్యేక పాత్ర పోషించారు. ఆనాడు రాముని కొరకు హనుమంతుడు తోడు గా ఉంటే నేడు రామభక్తులు సమన్వయంతో ఉండి రామరాజ్య స్థాపన కొరకు భక్తిశ్రద్ధలతో శ్రీ స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ స్వామివారి కళ్యాణం వేదపండితుల మంత్రో చరణాలు నడుమ ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పల సాత్విక సాయి, ఉప సర్పంచ్ చందుపట్ల ప్రశాంత్, గ్రామ పెద్దలు పుర ప్రముఖులు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సీతారాముల కళ్యాణోత్సవం లో పాల్గొన్న కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి

కామారెడ్డి ప్రతినిధి మార్చి 27. (ప్రజాజ్యోతి)
శ్రీరామనవమి పండగ సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని రైల్వే స్టేషన్లో శ్రీ రామ నవమి ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు సీతారాముల కళ్యాణం మహోత్సవం కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఆలయంలో సీతారాములకు పట్టు వస్త్రాలు అందజేశారు. శ్రీరామనవమి కళ్యాణ ఉత్సవం కనులవిందుగా తిలకించారు. అనంతరం మీ సందర్భంగా మాట్లాడుతూ. భావితరాలకు హిందూ సాంప్రదాయం, పండగల ప్రతిష్ఠత, నాగరికత, సాంప్రదాయాలను ఆచరించడంలో రేపటి తరాలకు దిక్సూచిగా నిలవాలని అన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

## రంగవల్లి,క్విజ్ పోటీలు ఘనంగా నిర్వహణ



**సదాశివనగర్, మార్చి 27 (ప్రజాజ్యోతి)**
లింగంపల్లి గ్రామంలో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవాదాయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రంగోలీ,ఆధ్యాత్మిక క్విజ్ పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది.గ్రామంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు సీతారాముల కళ్యాణం సందర్భంగా చిన్నారులకు రామాయణం, మహాభారతం, వేదాలు, ఉపనిషత్తులు వంటి భారతీయ ఆధ్యాత్మిక గ్రంథాల పై క్విజ్ పోటీలు నిర్వహించారు. రామాయణ మహాభారతం అంశంపై నిర్వహించి వారిలో ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పెంపొందించారు. రంగోలీ పోటీలో పాల్గొన్న వారు తమ సృజనాత్మకతను, కళాత్మక ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు.
పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు మంచి పోటీ స్ఫూర్తిని కనబరిచారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు రాబోయే హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా బహుమతులు ప్రదానం చేయనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన వారందరికీ ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి విశాలపై చిన్నారులకు పోటీలు నిర్వహించడం ద్వారా దేశభక్తి పెంపొందుతుందని అన్నారు.ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిర్వహించనున్నట్లు ఉత్సాహ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల తిరు కళ్యాణ మహోత్సవం



రామారెడ్డి మార్చ్ 27 (ప్రజా జ్యోతి)



శ్రీరామ నవమి సందర్భంగా సీతారామచంద్ర స్వామికి, అమ్మవారికి శాస్త్రోక్తంగా నిర్వహించే పవిత్ర వివాహ మహోత్సవం.?ముఖ్యంగా వైష్ణవ ఆలయాలలో విష్ణు మూర్తి వెలసిన చోట భక్తులు లోక కల్యాణం కోసం, తమ ఇంట్లో సుఖశాంతులు కలగాలని ఈ వేడుకను ఎంతో భక్తితో నిర్వహిస్తారు.'తిరు' అంటే పవిత్రమైన లేదా లక్ష్మీప్రదమైన అని 'కళ్యాణం' అంటే శుభకార్యం లేదా వివాహం.తిరుమలలో శ్రీవారి కళ్యాణం, భద్రాద్రిలో సీతారాముల కళ్యాణం, మధురైలో మీనాక్షి సుందరేశ్వరుల కళ్యాణం వంటివి,?దైవ దంపతుల అనుగ్రహం పొందేందుకు, సమాజంలో శాంతి నెలకొనేందుకు మరియు వివాహ దోషాలు తొలగిపోవాలని భక్తులు ఈ వేడుకలో పాల్గొంటారు.

ఇందులో మామూలు పెళ్లిళ్ల లాగే ఎదురుకోలు, కన్యాదానం, మాంగల్య ధారణ వంటి అన్ని వేద మంత్రాల సాక్షిగా జరుగుతాయి. ఈ సందర్భంగా రామారెడ్డి గ్రామంలోని పవిత్రమైన పుణ్యక్షేత్రలు శ్రీ సీతారామచంద్రస్వామి, రాజరాజేశ్వర ఉభయ ఆలయాల లో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శ్రీరామనవమి వేడుకలలో భాగంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి ఆలయ ప్రాంగణంలోని మండపంలో అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసిన ముత్యాల పందిరి లో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. చూడముచ్చటగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం తలంబ్రాలను ఒంగోలు ప్రసాద్ వారి కుటుంబ సమేతంగా స్వామివారికి సమర్పించారు.తదుపరి స్వామివారిని కళ్యాణ వేదికకు ఎదుర్కొల్లు రథాల గైన్ నుండి సాంప్రదాయబద్ధంగా స్వామివారిని గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ పట్టువస్త్రాలు స్వామివారికి అందజేయడం జరిగింది. అలంకరించి పల్లకి సేవలో బాజా భజంత్రీల వాయిద్యాలతో సౌండ్ సిస్టం ద్వారా అంగరంగ వైభవంగా స్వామి వారిని కళ్యాణ వేదికు తీసుకురావడం జరిగింది. తదుపరి వేద పండితులు నెమలి అభిలాష్ శర్మ, నెమలి రాధా కిషన్ శర్మ ఆధ్వర్యంలో వివిధ వేద పండితుల ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణ తో స్వామివారి కళ్యాణాన్ని కన్నుల విందుగా జరిపించారు.ఈ కళ్యాణాన్ని భక్తులు, ప్రజలు, తిలకించి పరవశించడం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవ వేడుకలలో సుమారు 100కు పైగా జంటలు పాల్గొన్నారు.

ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్..!

శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారామచంద్ర స్వామి సీతారాముల కళ్యాణోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ, ఎల్లారెడ్డి ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.తదుపరి ఈ యొక్క కార్యక్రమాల అనంతరం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు రంగు రవీందర్ గౌడ్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కూషనోళ్ల రమేష్, సొడం నవీన్,రాజేందర్, సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్,సుంకోజి గంగాధర్, ఈసన్నపల్లి సర్పంచ్ డోకి లచ్చయ్య, ఉపసర్పంచ్ రమేష్, ఆలయ కమిటీ సభ్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు , ఉత్సవ కమిటీ సభ్యులు అదేవిధంగా స్వచ్ఛంద సేవకులు వివేకానంద ట్రస్ట్ సభ్యులు, శివరామ భజన మండలి సభ్యులు, విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ సభ్యులు, వైద్య సిబ్బంది, విద్యుత్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, యువజన సంఘాల నాయకులు, ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొని శ్రీరామనవమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.



## కొండాపూర్‌లో సీతారాముల కళ్యాణం ఘనంగా



**రాజంపేట మార్చి 27 (ప్రజా జ్యోతి)**
రాజంపేట మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో శుక్రవారం శ్రీ రామ జన్మభూమి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామస్థులంతా కలసికట్టుగా పాల్గొని ఉత్సాహంగా ఈ వేడుకలను జరిపారు. కళ్యాణోత్సవం సందర్భంగా ఊరంతా శోభాయాత్ర నిర్వహించి, అనంతరం సాంప్రదాయ పద్ధతిలో సీతారాముల కల్యాణం జరిపించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి భక్తులకు ప్రసాదాన్ని అందించారు. ఈ మహోత్సవంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గాంధారిలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



**గాంధారి, మార్చి 27 (ప్రజాజ్యోతి)**
శ్రీరామనవమి సందర్భంగా గాంధారి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలు, తాండాల్లో సీతారాముల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామాలన్నింటిలో శోభాయాత్రలు నిర్వహించగా, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.గాంధారి మండల కేంద్రంలోని సీతారామాంజనేయ ఆలయంలో నిర్వహించిన కల్యాణోత్సవం కన్నుల పండుగగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిధంగా మండలంలోని పలు రామాలయాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ వేడుకల్లో వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కమనీయం..రమణీయం వైభవంగా సీతారాముల కళ్యాణం

-ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకున్న మర్కల్
-భక్తులతో కిటకిటలాడిన ఆంజనేయ స్వామి దేవాలయం
-14 సంవత్సరాల వనవాసానికి పట్టాభిషేకం
-లోక కళ్యాణం అవతరించిన రాముని చరితం
-పవిత్ర బంధానికి నిదర్శనం సీతారాముల కళ్యాణం
-పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన ఐలాపురం ప్రశాంత్ బాబు, గుండ్రెడ్డి నరేందర్ రెడ్డి దంపతులు





**సదాశివనగర్,మార్చి 27 (ప్రజాజ్యోతి)**

శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామంలో శుక్రవారం శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా,కన్నుల పండుగగా కమనీయం.. రమణీయంగా జరిగాయి.గ్రామంలో వేద మంత్రోచ్ఛరణాల నడుమ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవానికి నర్సింగరావు బాపు. కుమారుడు ఐలాపురం ప్రశాంత్ బాపు, గుండ్రెడ్డి నరేందర్ రెడ్డి. దంపతులు పట్టు వస్త్రాలు,తలంబ్రాలు సమర్పించారు. కళ్యాణం కనులారా చూసేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈ వేడుకలకుసర్పంచ్ ప్రియాంక-సుభాష్ రెడ్డి,ఉప సర్పంచ్ గుర్రపు లింగం, మర్కల్ గ్రామ ప్రజలు పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ ఆలయం వద్ద అంగరంగ వైభవంగా,కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ వేడుకలను వీక్షించేందుకు భక్తులు పెద్ద ఎత్తున కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ వేడుకలలో వేద పండితులు,భక్తులు,ప్రజలు, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాదాలను స్వీకరించారు గ్రామ భక్తులు మహిళలు, చిన్నారులు,సాంప్రదాయ నృత్యాలతో స్వామివారి ఊరేగింపును వాడ వాడల కన్నుల పండుగగా నిర్వహించారు. దీంతో గ్రామం ఆధ్యాత్మిక వాతావరణం సీతారాముల కళ్యాణం కనుల పండుగ జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ భక్తులుతదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో మర్కల్ గ్రామం ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.

# జనసేన సభ్యత్వ నమోదు: ఐదు లక్షల బీమా భరోసా



**రాజంపేట మార్చి 27 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండలంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతోంది. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పార్టీ కార్యకర్తలు, అభిమానుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా సభ్యత్వంతో పాటు బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు మండల ఇన్‌చార్జ్ బద్రి స్వామి తెలిపారు. సభ్యత్వం పొందిన వారికి సాధారణ మరణానికి రూ.1 లక్ష, ప్రమాదవశాత్తు అవయవాలు కోల్పోతే రూ.2.5 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు, పూర్తిగా వైకల్యం చెందితే రూ.5 లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించనున్నట్లు చెప్పారు. అదనంగా పార్టీలో గుర్తింపు, భద్రత కూడా కల్పించబడుతుందని వివరించారు. సభ్యత్వ నమోదు చివరి తేది మార్చి 29, 2026గా నిర్ణయించబడింది. సభ్యత్వానికి మీ ఆధార్ కార్డు నామిని ఆధార్ కార్డు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, ఫోన్ నెంబర్ మరియు రూ.400 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. రాజంపేట మండలంలోని జనసేన సైనికులు, అభిమానులు, జనసేన వీర మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సభ్యత్వం పొందాలని బద్రి స్వామి పిలుపునిచ్చారు. పార్టీపై, పవన్ కళ్యాణ్‌పై అభిమానమున్న వారు తప్పకుండా సభ్యత్వం తీసుకోవాలని కోరారు.

# భక్తి భావంతో శ్రీశైలం యాత్రకు కామారెడ్డి మండల బిఆర్ఎస్ నాయకులు

## ఘనంగా పూజలు, ఐక్యతకు నాంది

**కామారెడ్డి రూరల్, మార్చి 27 (ప్రజా జ్యోతి):**

కామారెడ్డి మండలానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు భక్తి శ్రద్ధలతో ప్రసిద్ధ శైవక్షేత్రమైన శ్రీశైలం దేవస్థానం కు సమూహంగా యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణంలో తాము భాగస్వాములయ్యారు.యాత్ర సందర్భంగా నాయకులు శ్రీ మల్లికార్జున స్వామి, భ్రమరాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. రాష్ట్రం శ్రేయస్సు, మండల అభివృద్ధి, గ్రామాల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాలు ఎంతో భక్తి, నియమ నిష్ఠలతో సాగాయి.ఈ పవిత్ర యాత్రలో క్యాసంపల్లి గ్రామ సర్పంచ్ ఆడప శ్యామ్, కొట్టాలపల్లి సర్పంచ్ ఆకుల శ్యాం కుమార్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, యువ నాయకులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. అదనంగా గూడెం బాలరాజు, పాత హనుమాన్లు, అంజలి రెడ్డి తదితరులు కూడా ఈ యాత్రలో భాగమై భక్తి ఉత్సాహాన్ని మరింత పెంచారు. అందరూ కలిసి భక్తి గీతాలు పాడుతూ, "హర హర మహాదేవ్" నినాదాలతో ఆలయ పరిసరాలను మార్మోగించారు.యాత్రలో భాగంగా నాయకులు శ్రీశైలంలోని పలు పుణ్య స్థలాలను సందర్శించి అక్కడి ఆధ్యాత్మిక విశేషాలను తెలుసుకున్నారు. నల్లమల అరణ్యాల మధ్య విరాజిల్లుతున్న ఈ పవిత్ర క్షేత్రం ప్రకృతి సౌందర్యం, ప్రశాంత వాతావరణం వారిని ఎంతగానో ఆకట్టుకుంది. భక్తులతో కిటకిటలాడుతున్న ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని ప్రతిబింబించింది.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక యాత్రలు మనుషుల్లో ధార్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు పరస్పర ఐక్యతను బలపరుస్తాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో మరింత కృషి చేయడానికి ఈ యాత్ర ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు.అలాగే గ్రామాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తాము ఎప్పుడూ ముందుంటామని నాయకులు స్పష్టం చేశారు. యాత్ర అనంతరం ప్రతి గ్రామంలో ప్రజలతో సమావేశాలు నిర్వహించి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని వెల్లడించారు.ఈ యాత్ర విజయవంతంగా పూర్తికావడంతో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. కామారెడ్డి మండలంలోని బి ఆర్ ఎస్ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ యాత్రను విజయవంతం చేశారు. భక్తి, ఐక్యత, సేవా భావాలకు ప్రతీకగా నిలిచిన ఈ శ్రీశైలం యాత్ర అందరి మదిలో చిరస్థాయిగా నిలిచేలా సాగింది.





# రామ్ లక్ష్మణ్ పల్లి లో సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్



**గాంధారి, మార్చి 27 (ప్రజాజ్యోతి)**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని గాంధారి మండలంలోని రామలక్ష్మణ్ పల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,పాలక వర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇస్రోజీవాడిలో శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం





**కామారెడ్డి రూరల్, మార్చి 27 (ప్రజా జ్యోతి):**
ఇస్రోజీవాడి గ్రామంలో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని గ్రామ ప్రజలు అపూర్వ భక్తి, అచంచల విశ్వాసంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని హనుమాన్ టెంపుల్ ప్రాంగణం ఈ సందర్భంగా పండుగ వాతావరణంతో కళకళలాడింది.పండుగకు ముందు రోజుల నుంచే గ్రామమంతా శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టి, ఆలయాన్ని విద్యుత్ దీపాలతో, పుష్పాలతో అద్భుతంగా అలంకరించారు. పండుగ రోజున తెల్లవారుజామున నుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పూజారులు వేద మంత్రోచ్చారణల నడుమ శ్రీ సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించగా, మహిళలు మంగళహారతులు పట్టి, భక్తి గీతాలు పాడుతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అలాగే విశ్వహిందూ పరిషత్, హిందూ దళ సభ్యులు, భక్తులు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తుల "జై శ్రీరామ్" నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.సాయంత్రం వేళ నిర్వహించిన పల్లకి సేవ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యుత్ దీపాల వెలుగుల్లో, డీజే సౌండ్స్, మేళతాళాల నడుమ శ్రీరాముల వారి విగ్రహాన్ని పల్లకిలో ఊరేగింపుగా గ్రామమంతా తీసుకెళ్లారు. గ్రామ వీధులు రంగురంగుల అలంకరణలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. యువత ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ, చిన్నారులు ఆనందంగా పాల్గొంటూ ఊరేగింపును మరింత శోభాయమానంగా తీర్చిదిద్దారు.

అనంతరం నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమం భక్తులకు విశేషంగా ఆకట్టుకుంది. వందలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించి, ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, మహిళలు స్వచ్ఛందంగా సేవలు అందిస్తూ తమ సేవాభావాన్ని చాటుకున్నారు.

ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు గ్రామంలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా మన సాంప్రదాయాలను, సంస్కృతిని తదుపరి తరాలకు చేరవేస్తాయని పేర్కొన్నారు. యువత పాల్గొనడం పట్ల ప్రత్యేక సంతోషం వ్యక్తం చేశారు.

భక్తి, ఆనందం, ఐక్యత, సేవా భావాలకు ప్రతీకగా నిలిచిన ఈ శ్రీరామ నవమి వేడుకలు ఇస్రోజీవాడి గ్రామంలో అత్యంత ఘనంగా, స్మరణీయంగా ముగిశాయి. గ్రామ ప్రజల సమిష్టి కృషి, అంకిత భావం ఈ వేడుకలను మరింత ప్రత్యేకంగా నిలబెట్టాయి.

# కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం

## -కిటకిటలాడిన ఆంజనేయ స్వామి దేవాలయం

**సదాశివనగర్, మార్చి 27 (ప్రజాజ్యోతి)**

శ్రీరామనవమి సందర్భంగా సదాశివనగర్ మండలం బొంపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయం లో శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది.

ఆలయాన్ని పుష్పాలతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించగా, పండుగ వాతావరణం నెలకొంది.వేదమంత్రాల నడుమ అర్చకుల ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా శ్రీ సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ దివ్య కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి దివ్య కృపను పొందారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. అనంతరం ఆంజనేయ స్వామి మాలాదారులు, గ్రామ ప్రజలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. తదనంతరం సీతారాముల కల్యాణ శోభయాత్రను సంప్రదాయ ముత్యాలతో వాడ వాడనా ఊరేగింపు గా



అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో హనుమన్ మాలాదారులు మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వర్ రావు. సర్పంచ్ గైని శ్రీనివాస్. ఉపసర్పంచ్ రాజయ్య. మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్. భజన మండలి సభ్యులు గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దోమల సమస్యకు తక్షణ పరిష్కారం

## -పిచికారి చేయించిన సర్పంచ్



**సదాశివనగర్, మార్చి 27(ప్రజాజ్యోతి)**
సదాశివనగర్ మండలం మూడేగం గ్రామంలో దోమల సమస్యను పరిష్కరించేందుకు దోమల మందు పిచికారి చేయించిన సర్పంచ్ గంగాధర్. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో దోమల తీవ్రత ఎక్కువ కావడం వల్ల ఇబ్బంది తలపెడుతున్న విషయం తెలుసుకొని చిన్నపిల్లలు పెద్దలు రోగాల బారిన పడకుండా గ్రామంలో వాడ వాడన పాలకవర్గంతో కలిసి దోమల నివారణకు మందు పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బెజగం చెరువు తాండాలో పోలీసుల బందోబస్తు

**నాగిరెడ్డిపేట్,మార్చి27(ప్రజాజ్యోతి):**
నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ స్థల విషయంలో రెండు తాండాల మధ్య ఘర్షణ జరుగుతుండడంతో శుక్రవారం పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు . మండలంలోని బెజగం చెరువు తాండ గ్రామపంచాయతీ పరిధిలో గల ఎర్రకుంట, బెజగం చెరువు తాండల మధ్య వాగ్వాదం ఘర్షణకు దారి తీయడంతో బందోబస్తు నిర్వహిస్తున్నామని, శాంతి భద్రతకు విఘాతం కలగకుండా తాండ వాసులు ఉండాలని, నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.



# ఇస్రోజీవాడిలో హిందూ వాహిని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం



**కామారెడ్డి రూరల్, మార్చి 27 (ప్రజా జ్యోతి):**
ఇస్రోజీవాడి గ్రామంలో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని గ్రామ ప్రజలు అపూర్వ భక్తి, అచంచల విశ్వాసంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని హనుమాన్ ఆలయ ప్రాంగణం ఈ సందర్భంగా పండుగ వాతావరణంతో కళకళలాడింది.పండుగకు ముందురోజుల నుంచే గ్రామమంతా శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పుష్పాలతో అద్భుతంగా అలంకరించారు. పండుగ రోజున తెల్లవారుజామున నుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పూజారులు వేద మంత్రోచ్చారణల నడుమ శ్రీ సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించగా, మహిళలు మంగళహారతులు పట్టి భక్తి గీతాలు పాడుతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అలాగే విశ్వహిందూ పరిషత్, హిందూ దళ సభ్యులు, భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తుల "జై శ్రీరామ్" నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

సాయంత్రం వేళ నిర్వహించిన పల్లకి సేవ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యుత్ దీపాల వెలుగుల్లో, మేళతాళాల నడుమ శ్రీరాముల వారి విగ్రహాన్ని పల్లకిలో ఊరేగింపుగా గ్రామమంతా తీసుకెళ్లారు. గ్రామ వీధులు రంగురంగుల అలంకరణలతో పండుగ శోభను సంతరించుకున్నాయి. యువత ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ, చిన్నారులు ఆనందంగా పాల్గొంటూ ఊరేగింపును మరింత శోభాయమానంగా తీర్చిదిద్దారు.

అనంతరం నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమం భక్తులకు విశేషంగా ఆకట్టుకుంది. వందలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించి, ప్రసాదం పంపిణీ చేశారు. గ్రామ యువకులు, మహిళలు స్వచ్ఛందంగా సేవలు అందిస్తూ తమ సేవాభావాన్ని చాటుకున్నారు.

ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు గ్రామంలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా మన సాంప్రదాయాలను, సంస్కృతిని తదుపరి తరాలకు చేరవేస్తాయని పేర్కొన్నారు. యువత పాల్గొనడం పట్ల ప్రత్యేక సంతోషం వ్యక్తం చేశారు.భక్తి, ఆనందం, ఐక్యత, సేవా భావాలకు ప్రతీకగా నిలిచిన ఈ శ్రీరామ నవమి వేడుకలు ఇస్రోజీవాడి గ్రామంలో అత్యంత ఘనంగా, స్మరణీయంగా ముగిశాయి. గ్రామ ప్రజల సమిష్టి కృషి, అంకిత భావం ఈ వేడుకలను మరింత ప్రత్యేకంగా నిలబెట్టాయి.

ఈ కార్యక్రమంలో హిందూ వాహిని ఆధ్వర్యంలో హిందూ వాహిని అధ్యక్షుడు చెన్నాల అనిల్ రెడ్డి, వంగల విశ్వం, చిందం మల్లేష్, ప్రశాంత్, వినీత్, రవి, లింగరావు తదితరులు పాల్గొన్నారు.



# గడ్చిరోలి ఎన్‌కౌంటర్‌లో అమరుడైన చందర్‌రావు జీవగాథపై పాట విడుదల

**కామారెడ్డి రూరల్, మార్చి 27 (ప్రజా జ్యోతి):**
మహారాష్ట్రలోని గడ్చిరోలి అరణ్య ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టు నేత, ఇస్రోజీవాడికి చెందిన చందర్‌రావు (అలియాస్ ప్రభాకర్, అలియాస్ పడకల్ స్వామి) యదార్థ జీవిత గాథ ఆధారంగా రూపొందించిన ప్రత్యేక గీతాన్ని తాజాగా విడుదల చేశారు.
ఈ గీతాన్ని మాజీ విప్లవకారుడు దయానంద్ కుమారుడు రమేష్ స్వయంగా ఆలపించి, ప్రజలకు అంకితం చేశారు. చందర్‌రావు జీవితంలో జరిగిన సంఘటనలు, ఆయన విప్లవ పోరాట ప్రస్థానం, ఎదుర్కొన్న కష్టాలు, చూపిన ధైర్యం, చేసిన త్యాగాలను ప్రతిబింబించేలా ఈ పాటను రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు.పాట విడుదల కార్యక్రమం సాదాసీదాగా అయినప్పటికీ భావోద్వేగపూరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాజీ విప్లవకారులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొని చందర్‌రావుతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయనతో గడిపిన సందర్భాలను స్మరించుకుంటూ నివాళులర్పించారు.వక్తలు మాట్లాడుతూ, చందర్‌రావు తన సిద్ధాంతాల పట్ల కట్టుబాటుతో ముందుకు సాగిన వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన జీవితం, పోరాటం గురించి యువతకు



తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ గీతాన్ని రూపొందించామని తెలిపారు. ఈ పాట ద్వారా ఆయన జ్ఞాపకాలు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచేలా చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం ద్వారా చందర్‌రావు జీవిత గాథను మరోసారి ప్రజల ముందుకు తీసుకువచ్చినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో పాల్గొన్నవారు ఆయనకు ఘన నివాళులు అర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు.

# టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన కామారెడ్డి కాంగ్రెస్ నాయకులు

**కామారెడ్డి, మార్చి 27 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నిజామాబాద్‌లో జరిగిన ఈ సమావేశంలో నాయకులు శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పండ్ల రాజు, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ (బుజ్జి), సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ప్రతిభ రమేష్, మాజీ సర్పంచ్ లింబాద్రి తదితరులు పాల్గొన్నారు. నాయకులు కలిసి మహేష్ కుమార్ గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా వివరించాలని సూచించారు. ముఖ్యంగా గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.అలాగే రానున్న ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు నాయకులు అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, గ్రామాల నుంచి జిల్లా స్థాయి వరకు కాంగ్రెస్ ప్రభావాన్ని



పెంచాలని కోరారు.ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి తాము కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో కామారెడ్డి ప్రాంతానికి చెందిన మరికొంతమంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# గర్గుల్ గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**కామారెడ్డి, మార్చి 27 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలంలోని గర్గుల్ గ్రామంలో శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధల నడుమ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం అంతా పండుగ వాతావరణంతో నిండిపోయి, భక్తి భావంతో కళకళలాడింది. ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో, పుష్పాలతో అందంగా అలంకరించి ప్రత్యేకంగా తీర్చిదిద్దారు.ఉదయం తొలిపూట నుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చి శ్రీరామచంద్ర స్వామికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య యాగాలు, హోమాలు జరిపి అనంతరం శ్రీ సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవం ఎంతో ఆధ్యాత్మిక వాతావరణంలో సాగి భక్తులను మంత్ర ముగ్ధులను చేసింది.గ్రామంలోని మహిళలు మంగళహారతులు ఇచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. యువకులు సేవా కార్యక్రమాల్లో పాల్గొని ఏర్పాట్లను విజయవంతం చేశారు. చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకోగా, భక్తులు భజనలు, కీర్తనలు చేస్తూ ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని పెంపొందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్, ఉప సర్పంచ్ ప్రవీణ్ ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ గ్రామంలో ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడం ఆనందదాయకమని, ప్రజల్లో ఐక్యత, భక్తి భావం పెంపొందుతుందని తెలిపారు. అలాగే గ్రామ అభివృద్ధికి ప్రజలంతా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సమీప గ్రామాల నుంచి కూడా భక్తులు తరలివచ్చి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించారు.
కళ్యాణోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించగా, వందలాది మంది భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. సేవా కార్యక్రమాల్లో గ్రామ యువత, మహిళా సంఘాలు చురుకుగా పాల్గొని తమ వంతు సహకారం అందించారు.మొత్తం మీద గర్గుల్ గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తి, సంప్రదాయం, ఐక్యతకు ప్రతీకగా నిలిచి గ్రామ చరిత్రలో మరపురాని ఘట్టంగా నిలిచింది.



# నేడు మెగా మెడికల్ హెల్త్ క్యాంప్

రామారెడ్డి మార్చ్ 27 (ప్రజాజ్యోతి)
రామారెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో శనివారం స్వచ్ఛంద సంస్థ నారాయణ మల్లారెడ్డి వారి సౌజన్యంతోవాతావరణ మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్,ఉప సర్పంచ్ నవీన్,ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుంది. మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తం డాక్టర్ల బృందంచే సేవలు ఉచితంగా బిపి,షుగర్, పరీక్షలు ఉచిత మందుల పంపిని,అవసరమైతే ఉచితంగా జనరల్ బాడీ చెకప్,రక్తం, మల, మూత్ర, తెమడ పరీక్షలు,ఎక్స్‌రేలు,ఈసీజీ, 2డీకో గుండె పరీక్షలు, సిటీ స్కాన్, ఎమ్మారై,దగ్గు, జలుబు, జ్వరం, నడుము,మోకాళ్ల నొప్పులు, గ్యాస్, అల్సర్, చర్మ సమస్యలు వంటి అనేక వ్యాధులకు ఉచితంగా చికిత్సలు అందించబడునని తెలిపారు. ఈ యొక్క అవకాశాన్ని గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని వైద్య సేవలను నిమిత్తం వచ్చేవారు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకొని రావాలని తెలిపారు.

# ధర్పల్లి ఎమ్మార్వో కార్యాలయంలో సుమారు 200 ట్రిప్పుల ఇసుక వేలం

## ఆర్ ఐ రాజేశ్వర్

**ధర్పల్లి :మార్చ్ /27 (ప్రజా జ్యోతి )**
నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం కొట్టాలపల్లి గ్రామ శివారులో అక్రమంగా నిలువ ఉంచిన 150 ఇసుక ట్రాక్టర్లు, హొన్నాజిపేట్ గ్రామ శివారులో 50 టాక్టర్లు ఇసుకను అక్రమంగా నిల్వ ఉంచారని ధర్పల్లి పోలీసుల ద్వారా విషయం తెలిసిన వెంటనే కొట్టాలపల్లి జిపిఓ, హొన్నాజిపేట్, జి పి ఓ లుముగ్గురు పంచు ల సమక్షం లో
స్వాధీన పరుచుకొని రేపటి రోజు బహిరంగ వేలం నిర్వహించబడుతుంది అందులో పాల్గొనవలసిన వారు 28వ తేదీ ఉదయం 11 గంటలకు తాసిల్దార్ కార్యాలయంలో పాల్గొనాలని ఆర్ ఐ రాజేశ్వర్ తెలియజేస్తున్నారు

# పెరిక సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



**బోధన్ ప్రజా జ్యోతి**
రుద్రూర్, రుద్రూర్ పెరిక సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా శుక్రవారం ఎన్నుకున్నారు.
అధ్యక్షులుగా:- బుద్దే ఎల్లప్ప
ఉపాధ్యక్షులుగా:- సురాజ్ శ్రీనివాస్, దుబాయ్ సాయిలు,
ప్రధాన కార్యదర్శిగా :- ముద్దసాని రాజు, కన్నె ప్రవీణ్,
కోశాధికారిగా :- ముద్దసాని చంద్రం, ఎంబరి గంగాసాగర్.
సహాయ కార్యదర్శిగా:- బుద్దే సాయిలు, లింగాల రాజు, బుద్దే రుక్మాజి, బుద్దె.శంకర్,
గౌరవ అధ్యక్షులుగా:- సూరజ్ సాయిలు, కన్నెరవి లను ఎన్నుకున్నారు.
బుద్దే ఎల్లప్ప కి అధ్యక్ష పదవి ఇవ్వడం చాలా గర్వకారణం అని అశోక్ తెలిపారు.ఎల్లప్ప చాలా మంచివారు చాలా వినయం విధేయతా సౌమ్యులు బుద్ధివంతులు మంచి మనుషులు గొప్పవారు అలాంటి మహోన్నత వ్యక్తికి గౌరవం ఇవ్వడం చాలా మంచి విషయం
అదేవిధంగా పత్రిక రంగంలో ప్రముఖ విలేకరులైన కన్నీరవి కి అదేవిధంగా ఉపాధ్యక్షులుగా సురాజు శీను కి ఇచ్చినందుకు ధన్యవాదములు విలేఖరి అశోకు తెలిపారు.

# భారీగా ఇసుక డంపు

బోధన్ ప్రజా జ్యోతి
నిజామాబాద్ జిల్లా సాలూరు మండలం సాలూర, ఖాజాపూర్ మధ్యలో రహదారి పక్కన భారీ మొత్తంలో ఇసుక డంపు ఉందని గ్రామస్తులు తెలిపారు. ప్రతిరోజు ఇసుక డంపు ఉంటుందని రాత్రిపూట తిప్పర్ల ద్వారా పలు ప్రాంతాలకు ఇసుక అధికా రేట్లకు విక్రయాలు చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.



# సాటాపూర్ అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం.





**రెంజల్,మార్చి 27 (ప్రజా జ్యోతి):**
రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో ఉన్న రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా, భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి అనంతరం సీతారాముల కళ్యాణోత్సవాన్ని వైభవంగా జరిపారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది. పురోహితులు వేద మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించగా, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తిలకించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాముల దివ్య కల్యాణాన్ని వీక్షించడం ద్వారా పుణ్యం లభిస్తుందని భక్తులు విశ్వసిస్తూ, భారీగా హాజరయ్యారు. అలయాన్ని పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించడంతో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు కలసికట్టుగా ఏర్పాట్లలో భాగస్వామ్యమై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహం నెలకొనగా, భక్తి భావం వెల్లివిరిసింది. శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణాన్ని దర్శించుకోవడం విశేష పుణ్యఫలాన్ని ఇస్తుందని పండితులు తెలిపారు. అనంతరం రాములోరి పల్లకిని గ్రామంలోని ప్రధాన విధుల గుండా ఊరేగింపు గా తీసుకెళ్లారు. ఇఈ ఊరేగింపు లో పెద్ద ఎత్తున మహిళలు,గ్రామ పెద్దలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# మాధవ్‌నగర్‌లో సాయిబాబా జన్మోత్సవాలు



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి



**నిజామాబాద్ రూరల్:మార్చ్, 27 (ప్రజా జ్యోతి)**
నిజామాబాద్ రూరల్ పరిధిలోని బర్దిపూర్ శివారులో గల మాధవ్‌నగర్ సాయిబాబా ఆలయంలో స్వామివారి జన్మోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్. ఆర్. భూపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు శాలువాతో సన్మానం చేసి గౌరవించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు కమిటీ సభ్యులు సాదరంగా స్వాగతం పలికారు. వేడుకల్లో భాగంగా డోలికోత్సవం సహా పలు పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయం ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి మాట్లాడుతూ సాయిబాబా జన్మోత్సవాలను వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరి పై ఉండాలని ఆకాంక్షించారు. అలాగే శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ డిచ్‌పల్లి మండల అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, సర్పంచ్ ఫోరం జిల్లా అధ్యక్షుడు మునిపల్లి సాయి రెడ్డి, నాయకులు పొలసాని శ్రీనివాస్, ధర్మగౌడ్, హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.



## రాములయ్యకు పట్టు వస్త్రాలు సమర్పణ



**బోధన్ ప్రజా జ్యోతి**
నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణ శక్కరనగర్ లో గల శ్రీరామ నవమి వేడుకలో బాగంగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తరుపున పట్టు వస్త్రాలు, రూ. 25000/- నగదు రూపాయలు మరియు తలంబ్రాలు రాములవారికి సమర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం లో తెలంగాణా సీనియర్ జాగృతి నాయకులు గట్టు హరికృష్ణ, అంబం గ్రామ సర్పంచ్ పరుష సుమన్,రంజిత్,కట్టర్ శ్రీకాంత్,వీరేశం,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌కు నిప్పు ఘటనపై కేసు నమోదు

ప్రత్యేక బృందాలతో నిందితుల గాలింపు ప్రారంభం ఎస్సై జె రామకృష్ణ



**నిజామాబాద్ రూరల్: మార్చి, 27 (ప్రజా జ్యోతి)**
సిరికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాక్టర్‌కు నిప్పు పెట్టిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఎస్సై జె రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... సిరికొండ మండలం పందిమడుగు గ్రామానికి చెందిన రైతు మాలవత్ రవి (38) తనకు చెందిన జాండర్ ట్రాక్టర్ (నంబర్: టీఎస్ 16 యు సి 6466) ను ఈ నెల 26న సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో తన పొలం వద్ద ఉంచి ఇంటికి వెళ్లాడు. శుక్రవారం వేకువ జామున గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్‌కు నిప్పు పెట్టడంతో డీజిల్ ఇంజిన్, టైర్లు పూర్తిగా కాలిపోయాయి. ఈ ఘటనలో ట్రాక్టర్‌కు భారీ నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది.

బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. నిందితులను గుర్తించి పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.

ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రైతు ఆస్తులపై దాడులు జరగడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కోటగిరిలో కుస్తీ పోటీలు





బోధన్ ప్రజా జ్యోతి
నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని వినాయక్ నగర్ కాలనీలో శ్రీరామనవమి సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే గ్రామస్తులంతా కలిసి కుస్తీ పోటీలు నిర్వహించడం జరిగింది. వివిధ పట్టణాలు వివిధ రాష్ట్రాలు వివిధ మండలాల నుంచి వచ్చిన కుస్తీ వీరులు కుస్తీలో తలపడ్డారు, గెలిచిన కుస్తీ వీరులకు బహుమతులు ప్రధానం చేశారు ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్ర పర్యవేక్షణ భాగంగా కోటగిరి ఎస్సై సునీల్ పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కుస్తీ పోటీలను తిలకించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అదే విధంగా ప్రముఖులు తేల రవితోపాటు విలేకరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సిరికొండలో ‘ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక లో’ ప్రత్యేక వైద్య శిబిరం

నిజామాబాద్ రూరల్: మార్చి, 27 (ప్రజా జ్యోతి) తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ‘ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక’ (99 రోజుల కార్యాచరణ)లో భాగంగా సిరికొండ మండలంలో శనివారం ప్రత్యేక వైద్య కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం సిరికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో జరగనుండగా, ఐఆర్ఎస్ అధికారి ఐఆర్ఎస్ అధికారి జరుపుల గోవర్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. మండల ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులచే ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించబడతాయి. వివిధ అనారోగ్య సమస్యలకు సంబంధించి నిపుణుల సలహాలు, అవసరమైన మందులు అందించడంతో పాటు అవసరమైతే శస్త్రచికిత్సలు మరియు తదుపరి వైద్యం కోసం మార్గదర్శనం కూడా కల్పించనున్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను ప్రజలకు చేరువ చేయడంలో కీలకంగా మారనుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# బోర్గాంలో శ్రీరామనవమి శోభాయాత్ర





### -ధర్మరక్ష సేనా ఆధ్వర్యంలో నిర్వహణ
### - ప్రారంభించిన ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి

**నిజామాబాదు రూరల్: మార్చ్, 27 (ప్రజా జ్యోతి)**
నిజామాబాద్ రూరల్ బోర్గాం గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా ధర్మరక్ష సేనా ఆధ్వర్యంలో శుక్రవారం శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్. ఆర్. భూపతిరెడ్డి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో శ్రీరాముడి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి జెండా ఊపి శోభాయాత్రను ప్రారంభించారు.గ్రామంలోని ప్రధాన వీధుల గుండా నయనానందకరంగా సాగిన శోభాయాత్రలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీరాముని జయజయధ్వానాలతో గ్రామం అంతా మార్మోగింది. సంప్రదాయ వాద్యాలు, భక్తి గీతాలతో శోభాయాత్ర భక్తి వాతావరణాన్ని సృష్టించింది.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి మాట్లాడుతూ, ఆదర్శమూర్తి శ్రీరాముడి జీవితం నేటితరానికి మార్గదర్శకమన్నారు. యువత శ్రీరాముడి ఆచరణను ఆదర్శంగా తీసుకొని సన్మార్గంలో నడవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవరుచుకొని మంచి విలువలతో జీవించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఉమారాణి, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, సర్పంచ్ ఫోరం జిల్లా అధ్యక్షుడు మునిపల్లి సాయి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొలసాని శ్రీనివాస్, రాంచందర్ గౌడ్, అంబర్ సింగ్, రమేష్ రెడ్డి, శ్రీనివాస్, హన్మండ్లు, ధర్మరక్ష సేనా నాయకులు సోమరాజు ఋషి తదితరులు పాల్గొన్నారు.

## ఇందల్వాయి రామాలయంలో ఘనంగా రాముల వారి కళ్యాణ మహోత్సవం

### పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి.



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) మార్చ్.27**
ఇందల్వాయి రామాలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు.పాల్గొన్న ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డివేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ సాగిన కల్యాణ వైభోగం
ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు
ఎమ్మెల్యేకు సాదర స్వాగతం పలికిన గ్రామస్థులు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టీకరణ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్య డా.ఆర్. భూపతి రెడ్డి పేర్కొన్నారు. ఇందల్వాయి గ్రామంలోని ప్రసిద్ధ సీతారామచంద్ర ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్న నేపథ్యంలో శుక్రవారం శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ స్వామివారి కల్యాణం వైభవంగా సాగింది. ప్రజలందరి పై ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించి ,వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. ఆలయానికి సంబంధించి పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,ఇందల్వాయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నవీన్ గౌడ్,సర్పంచ్ ఫోరం జిల్లా అధ్యక్షులు మునిపల్లి చిన్న సాయి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మునిపల్లి సాయిరెడ్డి పొలసాని శ్రీనివాస్,రాంచందర్ గౌడ్,అంబర్ సింగ్,స్థానిక గ్రామ సర్పంచ్ గంగామణి-గంగారాం,వీడీసీ సభ్యులు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సుదర్శన్ మోతిలాల్ బోర్వెల్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మాపూర్ లో శ్రీరామనవమి శోభయాత్ర



**జక్రాన్ పల్లి , మార్చి 27 ప్రజా జ్యోతి**
జక్రాన్ పల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శోభయాత్ర ఘనంగా నిర్వహించారు . ప్రత్యేకంగా అలంకరించి న వాహనంలో శ్రీరాముని చిత్రపటానికి పూజలు నిర్వహించారు అనంతరం కొబ్బరికాయ కొట్టి జండా ఊపి శోభయాత్రను ప్రారంభించారు గ్రామంలో ప్రధాన వీధుల గుండా జరిగిన శోభయాత్రలో భక్తులు పాల్గొన్నారు శ్రీరాముని స్మరణతో గ్రామమంతా మార్మోగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రొయ్యల లాస్య నరేష్ , ఉప సర్పంచ్ గట్టు వినోద్ , హనుమాన్ మాలధార భక్తులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

## వృద్ధుడు మృతి... కేసు నమోదు



**నిజామాబాద్ రూరల్: మార్చి, 27 (ప్రజా జ్యోతి)**
మోపాల్ మండలం సిర్పూర్ గ్రామంలో ఓ వృద్ధుడు అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.
పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సిర్పూర్ గ్రామానికి చెందిన పార్వతి లక్ష్మణ్ (68) గత రెండు నెలలుగా ఛాతి నొప్పితో బాధపడుతూ మందులు వాడుతున్నాడు. భార్య లేకపోవడం వల్ల కూడా మనస్థాపానికి గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున సుమారు 5 గంటల సమయంలో తన ఇంటి మెట్ల పక్కన ఉన్న స్లాబ్ ఇంప సలాపలకు దోవితితో ఉరివేసుకొని మృతి చెందిన స్థితిలో కనిపించాడు. ఈ విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.మృతుని కుమారుడు పార్వతి మహేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మోపాల్ ఏ.ఎస్.ఐ. టి. నాగభూషణం తెలిపారు.

## సిరికొండలో సీతారాముల పల్లకి శోభాయాత్ర

### భక్తులతో కళకళలాడిన ప్రధాన వీధులు

**నిజామాబాద్ రూరల్: మార్చి, 27 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండల కేంద్రంలో శుక్రవారం హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల పల్లకి శోభాయాత్రను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.పల్లకి సేవలో భాగంగా స్వామివారి విగ్రహాలను విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నుండి అంగడి బజార్ మీదుగా ఊరేగింపుగా తీసుకువచ్చి, శ్రీ శేష సాయి లక్ష్మీనారాయణ మందిరంలో ప్రతిష్టించనున్న నవగ్రహ విగ్రహాలను కూడా శోభాయాత్రలో భాగంగా ఊరేగించారు. డీజే, మంగళవాయిద్యాల నడుమ తెలంగాణ చౌరస్తా వరకు శోభాయాత్ర నయనానందకరంగా సాగింది.శ్రీరామ నామస్మరణతో మార్మోగిన వీధుల్లో భక్తులు హర్షధ్వానాలతో పాల్గొనగా, గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పల్లకి యాత్రలో మహిళలు, యువతులు, యువకులు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని భక్తి భావాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా గ్రామంలో సీతారాముల జయజయధ్వానాలతో భక్తి పరవశం నెలకొని, ఆధ్యాత్మికతకు ప్రతీకగా ఈ శోభాయాత్ర నిలిచింది.



## తాళ్ల రామడుగు సీతారామాలయంలో కళ్యాణ మహోత్సవం

### అందంగా ముస్తాబైన ఆలయం

**నిజామాబాద్ రూరల్ : మార్చి, 27 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండలం తాళ్ల రామడుగు గ్రామంలోని సీతారామాలయంలో శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీరామ నవమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, మంగళవాయిద్యాల నడుమ భక్తి శ్రద్ధలతో కార్యక్రమాలు సాగాయి.
పూజారులు వేద మంత్రోచ్చారణల మధ్య సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించగా, భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. కళ్యాణోత్సవం సందర్భంగా ఆలయం పుష్పాలతో అలంకరించబడగా, గ్రామం మొత్తం భక్తి వాతావరణంతో కళకళలాడింది. ఆలయ కమిటీ అధ్యక్షుడు బాకారం రవి, నక్క రాజేందర్, కుందేళ్ళ శ్రీనివాస్, తదితరులు పర్యవేక్షించారు.
అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.
ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

